This question paper contains 4+2 printed pages]

*Your Roll No.................*

**8574**

**B.A. (PROGRAMME)/I** **IS**

TELUGU—Paper I (A)

(Admission of 2004 and onwards)

*Time : 3 Hours* *Maximum Marks : 75*

***(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)***

1. తెలుగుజాతి సంస్కృతి పరిణామంలో, మహిళల పాత్రను విశదీకరించండి.

**లేదా**

తెలుగు భాషకున్న మాధుర్య గుణాన్ని వివరించండి. 18

2. తెలుగుదనం ఏయే తీరుతెన్నుల రూపుదిద్దుకొన్నదో పరిశీలించండి.

**లేదా**

తెలుగు వాఙ్మయంలో హాస్యరచనాభివానాన్ని సమీక్షించండి. 17

3. ఢిల్లీ జనజీవనంలో ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న కష్టాలను పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి లేఖను వ్రాయండి.

**లేదా**

మీ కళాశాల గ్రంథాలయాన్ని గురించి వివరిస్తూ, కావలసిన అదనపు సౌకర్యాలను గురించి మీ మిత్రునికి **ఒక** లేఖను వ్రాయండి. 15

4. ఈ క్రింది సామెతలు లేదా జాతీయాలలో **రెండింటిని** వివరించండి:

(*i*) గుండెల మీది కుంపటి

(*ii*) కోటికి పడగెత్తటం

(*iii*) అడవి గాచిన వెన్నెల

(*iv*) ఏరు దాటి తెప్పను తగలేసినట్లు 2×2½=5

5. **రెండు** పారిభాషిక పదాలను వివరించండి:

(*i*) కవి

(*ii*) పురాణము

(*iii*) శతకము

(*iv*) ఛందస్సు 2×2½=5

6. ఈ క్రింది ప్రసంగాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

త్యాగయ్య గొప్ప వాగ్గేయకారుడు. సంగీత ప్రపంచంలో ఆయన కృతులు ఆపాతమధురాలు. 18వ శతాబ్దం ప్రపంచానికి సమర్పించిన అనర్ఘరత్నం ఆయన. తంజావూరు అయన సంగీత సాహిత్యాలకు పుట్టినిల్లు.

త్యాగయ్య గొప్ప కవీ, సంఘసంస్కర్త అయినప్పటికీ మహా సంగీతవేత్త, భక్తుడు గానే రూఢికెక్కాడు. ఆధ్యాత్మిక దృక్పథంతో, భక్తి పారవశ్యంతో కృతులు రచిస్తూ కాలం

గడిపినప్పటికీ ఆయన రచనల్లో ఆనాటి సాంఘిక పరిస్థితులనేకం ప్రతిఫలించాయి. తల్లిదండ్రుల నుంచి సంగీత సాహిత్య సంప్రదాయం, సద్భక్తి, లౌకిక భోగాల పట్ల విరక్తి ఆయనకు వారసత్వంగా అబ్బిన పెన్నిధులు. 24 వేల కృతులు రచించాడట కాని ఒక వేయి కృతులు మాత్రమే లభిస్తున్నాయి. 'త్యాగరాజ నుత' అనే ముద్ర వాటన్నిటిలోనూ కనుపిస్తుంది.

ఆయన కొన్ని కృతులను సాహిత్యధర్మం నుంచి తప్పించి, సంగీతానికే ప్రాధాన్యమిచ్చి రచించాడు. సాహిత్య గాంభీర్యం ఉట్టిపడే రచనలను కూడా చేశాడు. ఆయన అవలంబించిన సరిక్రొత్త గీతిమార్గం వల్ల గాయకుల మనోధర్మాలు, భావోద్రేకాలు రసవంతంగా కల్పనా సమృద్ధితో విస్తరింపజేయటానికి అవకాశం ఏర్పడింది.

త్యాగయ్య కాలానికి ఆంగ్లేయుల ప్రాబల్యం హెచ్చింది. ఆయన పాశ్చాత్యుల పోకడలను గ్రహించి, వారి వాద్యాలను

స్వీకరించి, చిన్ని చిన్ని మార్పులతో వాటిని కర్ణాటక సంగీతానికి అనువర్తింపజేశాడు. కొత్త కొత్త మెట్లతో రాగవరసలను కల్పించాడు. శ్రీరామభక్తుడై భక్తిమయ కృతులను రచించి, తాను తరించి జాతిని తరింపజేశాడు. ఆయన వాణి ఇతర జాతుల వారిని గాయకులనుగా చీర్చిదిద్దింది. ఎంతటి మహా భక్తుడో, ఎంతటి సంగీత నిధో-అంతటి సంస్కార ప్రియుడైన ఆధునిక కవి. శ్రీరాముని కేవలం ఒక అలౌకిక భావనగా కాక, ఒక పరిపూర్ణ మానవునిగా చిత్రించి, రామరాజ్యాన్ని భక్తకోటికి సన్నిహితం చేశాడు.

**ప్రశ్నలు:**

(1) త్యాగయ్య జీవితాన్ని సమీక్షించండి.

(2) సంగీతంలో త్యాగయ్య చేసిన ప్రయోగా లేమిటి?

(3) త్యాగయ్య భక్తి తత్వాన్ని వివరించండి.

(4) ఈ క్రింది పదాలలో **మూడింటి** అర్థాలను వ్రాయండి.

(*i*) సంఘసంస్కర్త

(*ii*) ప్రాబల్యం

(*iii*) భక్తి

(*iv*) సన్నిహితం

(*v*) పారవశ్యం

(*vi*) ప్రాధన్యం

(5) ఈ ప్రసంగానికి **ఒక** మేలి శీర్షికను నిర్ణయించండి.

3×5=15